


నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 13, మార్చి 2026 పేజీలు:4


## వేట ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-మార్చి 12:

పాలకుర్తి మండలంలోని సోమేశ్వర్ కల్యాణ మండపంలో గురువారం వేట ఫౌండర్, చైర్మన్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఉమెన్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళల సాధికారతను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా, మహిళలు అధిక సంఖ్యలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల ప్రతిభను మిగతా 2లో..




## ఆ ముగ్గురూ.. ఒక్కటయ్యారు

- మేఘున్నపై చిన్నన్న ప్రశంసలు
- చిన్నన్న పొగడ్తలతో కళ్ళు చమర్చిన మేఘున్న
- డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి చొరవతో ఇద్దరి మధ్య కుదిరిన సమన్వయం
- క్యాడర్‌లో సంతరించుకున్న నూతనోత్సాహం

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్/జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి)-మార్చి 12:

కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీల పుణ్యమా అని ఆ ముగ్గురు నేతలు ఒక్కటయ్యారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండల కమిటీల ఎన్నిక సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు ప్రసంగించారు. మిగతా 2లో..










# వేట ఆధ్వర్యంలో ఘనంగా ఉమెన్స్ డే వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రోత్సహించేలా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాటలు, నృత్య ప్రదర్శనలు ఇతర సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మహిళలు, విద్యార్థినులు ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. కార్యక్రమాల్లో ప్రతిభ కనబర్చిన మహిళలు విద్యార్థినులకు వేట సంస్థ ఆధ్వర్యంలో మెమోటోలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. నేటి కాలంలో మహిళలు విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో ముందంజలో ఉన్నారని అన్నారు. మహిళలు తమ ప్రతిభను మరింతగా వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. మహిళల సాధికారత కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, వాటిని సద్వినియోగం చేసుకుని మహిళలు మరింత అభివృద్ధి చెందాలని సూచించారు. ఈ సందర్భంగా వేట ఫౌండర్, చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ. మహిళల అభివృద్ధి కోసం సమాజం మొత్తం కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు వచ్చి ప్రతి రంగంలో తమ ప్రతిభను చాటుకోవాలని పేర్కొన్నారు. మహిళల సాధికారత లక్ష్యంగా వేట సంస్థ వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలకు ప్రోత్సాహం అందిస్తోందని తెలిపారు. భవిష్యత్తులో కూడా మహిళల అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్ర మాలు చేపడతామని చెప్పారు. అనంతరం ఉమెన్ ఎంపవరమెంట్ అసోసి యేషన్ (వెట) బ్రోచర్‌ను ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వేట ఫౌండర్ & చైర్మన్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కలిసి ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మహిళా ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న మహిళా అధికారులు, మహిళా నా య కు లు , కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఆ ముగ్గురూ ఒకటయ్యారు!



(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో ఆ ముగ్గురు నేతలు ఒకే వేదికపై చేరి చిరునవ్వులు చిందించారు. ఒకరినొకరు గౌరవించుకుంటూ ప్రశంసలు కురిపించుకున్నారు. ఈ క్రమంలో చిన్నారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పదవి పొందాలంటే పార్టీ పట్ల తప్పకుండా ఆ నాయకుడికి నిబద్ధత ఉండాలని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా వచ్చిన మేఘారెడ్డికి మాట్లాడడం రాదని తాను చాలా రోజులు అనుకున్నానని కానీ రోజురోజుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి ఎదుగుతూ వస్తున్నాడన్నారు. ఇప్పుడు మేఘారెడ్డి ప్రసంగిస్తే గుద్దు గుద్దినట్లుగా ఉంటుందని చిన్నారెడ్డి ప్రశంసించడంతో వేదికపై ఉన్న మేఘారెడ్డి ఆయనకు నమస్కారం చేస్తూ తన కళ్ళు చమర్చారు. ఇన్నాళ్లు పరస్పర విమర్శలతో వీరి మధ్య ఉన్న దూరం ఒక్కసారిగా పటాపంచలైంది. ఎమ్మెల్యే మేఘారెడ్డి సైతం చిన్నారెడ్డి సీనియారిటీని గౌరవిస్తానని పార్టీలో అలాంటి నిబద్ధతగల నాయకుడు మరెవరు ఉండరని చిన్నారెడ్డే అందరికీ ఆదర్శమని కొనియాడారు. వనపర్తి అభివృద్ధికి తాము ముగ్గురం త్రిబుల్ ఇంజన్ లా పనిచేస్తామని ఎమ్మెల్యేగా తాను, రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా చిన్నారెడ్డి, డీసీసీ అధ్యక్షులుగా శివసేనారెడ్డి లం కలిసి వనపర్తి స్థితిగతులనే పూర్తిగా మార్చి చూపిస్తామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. ఒకే వేదికపై ఎమ్మెల్యే మేఘారెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డిలు ఆనందంగా కనిపించడం పై పార్టీ క్యాడర్ లో కొత్త ఉత్సాహం సంతరించుకుంది. ఒక్కసారిగా పార్టీలో ఈ పాజిటివ్ మార్పుకు కొత్త డిసిసి అధ్యక్షులు శివసేనారెడ్డి చతురతనే కారణమని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నారు. ఇటు తన సీనియర్ చిన్నారెడ్డిని, అటు తన జూనియర్ మేఘారెడ్డిని సమన్వయం చేసి పార్టీపై ఆయన పట్టు సాధించారు. దీంతో ఇటీవల జరిగిన ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడంతో ప్రతిపక్ష పార్టీలన్నీ కంగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ పదవుల్లోనూ అర్హులకే అందలం దక్కుతుందని ఈ ముగ్గురు నాయకులు స్పష్టం చేయడం పట్ల పార్టీ క్యాడర్ ఆనందం వ్యక్తం చేస్తోంది.

# కేంద్రీయ విద్యాలయం తానే తెచ్చాననడం ఎమ్మెల్యేకు తగదు

**-సొంత మండలానికి రోడ్డు వేసుకోలేని ఎమ్మెల్యే వెయ్యి కోట్ల నిధులెలా తెస్తాడు.**

**-బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ.**



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

దేశవ్యాప్తంగా 57 నూతన కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుడితే అందుకు భిన్నంగా ఎమ్మెల్యే మేఘారెడ్డి తన కృషి వల్లనే పాఠశాల మంజూరయిందని ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ విమర్శించారు. గురువారం పార్టీ కార్యాలయంలో అధికార ప్రతినిధి పెద్ది రాజు నేతృత్వంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మేగారెడ్డి ఎంపీటీసీ గా ఉన్న సమయంలోనే నాగర్ కర్నూల్ మాజీ పార్లమెంటు సభ్యులు పోతుగంటి రాములు పార్లమెంటులో గట్టిగా పోరాడి వనపర్తికి కేంద్రీయ విద్యాలయం వచ్చేలా కృషి చేశాడని గుర్తు చేశారు. ఎమ్మెల్యే హోదాలో ఉండి కూడా తన సొంత మండలానికి రోడ్డు వేయించుకోని ఆయన వెయ్యి కోట్ల నిధులు ఎలా తెచ్చాడని దెప్పిపొడిచారు. కేంద్రీయ విద్యాలయానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో, కేంద్ర ప్రభుత్వం ఎన్ని నిధులు ఇచ్చిందో.. భవిష్యత్తులో నూతన భవనానికి అలాగే విద్యా అవసరాలకు ఏ ప్రభుత్వం నిధులు ఇస్తుందో పూర్తి వివరాలతో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉండాలని బిజెపి తరపున డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాశెట్టి శ్రీనివాసులు, ఎస్సీ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు ఆగు పోగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడమే తమ ధ్యేయం

**-బిఆర్ఎస్ హయాంలో దివాలా.. కాంగ్రెస్ ప్రభుత్వంలో లాభాల బాట పట్టింది**

**-ఆర్టీసీ డిపోలో నూతన బస్సులను జండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. వనపర్తి డిపోకు నూతనంగా వచ్చిన బస్సులను ఆయన డిపో మేనేజర్ దేవేందర్ గౌడ్ తో కలిసి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కేవలం వనపర్తి డిపోకే 15 పల్లె వెలుగు బస్సులు, 11 ఎక్స్ ప్రెస్ బస్సులు, 2 డీలక్స్ బస్సులు, 4 ఎలక్ట్రికల్ బస్సులతో కలిపి మొత్తం 32 కొత్త బస్సులు వచ్చినట్లు ఆయన తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ దివాలా తీసిందని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేవలం వనపర్తి డిపోనే 10 కోట్ల ఆదాయం సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ చైర్మన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, జై కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, బ్రహ్మం చారి తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు

కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ మార్చి 12:

కల్వకుర్తి పట్టణంలోని ఏడు పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ మొదటి సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. 7 సెంటర్లలో 1673 మంది విద్యార్థులకు గాను 1615 విద్యార్థులు హాజరు కాగా 58 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ బి. రాంరెడ్డి తెలిపారు. అదేవిధంగా ఈ రోజుతో మొదటి సంవత్సరం ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని రాంరెడ్డి వెల్లడించారు. పరీక్షల్లో ఏలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని తెలిపారు.

# హామీలను తక్షణమే అమలు చెయ్యాలి

**లంబాడక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు జాటోత్ బాలునాయక్**



తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చ్ 12

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఎస్టీ డెకరేషన్ హామీలను తక్షణమే అమలు చెయ్యాలి అని మండలం కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాటోత్ బాలు నాయక్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా గిరిజనులకు ఇచ్చిన ఒక్క హామీని కూడా అమలపరచలేదని బాలు నాయక్ మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే సమీక్షంలో ఇచ్చిన మాటను తుంగలోకి తొక్కి గిరిజనులకు మోసం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం బడ్జెట్ సమావేశంలో గిరిజనుల సంక్షేమానికి అవసరమైన నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. తండాలను రెవెన్యూ హోదా పరిపాలన వైఫల్యం గతంలో ప్రకటించిన గిరిజన తండా గ్రామపంచాయతీలను సంపూర్ణ గ్రామ పంచాయతీలుగా మార్చడంలో ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆయన ఆరోపించారు. దీనివల్ల తండాలో పాలన కుంటుపడుతుందని. తక్షణమే వాటిని రెవెన్యూ విలేజ్ గా గుర్తించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్పొరేషన్ల ఏర్పాటు సేవాలాల్ కొమరం భీమ్ ఎరుకల కార్పొరేషన్ ఊసే లేదు ఐటిడిఏలు మహబూబాద్. ఖమ్మం. నల్లగొండ. మహబూబ్నగర్ నిజామాబాద్ జిల్లాలో ఐదు మందిర ప్రాంతంలో ఐటీడీలు ఏర్పాటు అటకెక్కింది నివాసం ఆర్థిక సాయం ఇందిరమ్మ ఇళ్లకు ఆరు లక్షలు గిరిజన బంధు కింద రూపాయలు 12 లక్షల సాయం ఏమైందని ఆయన అన్నారు విద్యార్థులకు మొండిచేయి స్కాలర్ షిప్ పెంపు విద్యార్థులకు స్కూటీలు ఉన్నంత చదువులకు ఇచ్చే ఆర్థిక సాయం అమలా కావడం లేదని నిరుద్యోగ్యాలకు ఇస్తామన్న రూపాయలు ఐదు లక్షల నిరుద్యోగ భృతి ఊసు లేదు. రాజకీయ ప్రధానిత్య. లంబాడి వర్గానికి వెంటనే క్యాబినెట్ హోదా కలిగిన మంత్రి పదవిని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డెకరేషన్ తక్షణమే చట్టబద్ధం చేసి అమలు చేయాలి. ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పెద్ద ఎత్తున గిరిజన సంఘాలతో ఐక్య కార్యక్రమాలను ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు.

# సిమెంట్ రోడ్డు పనులను పర్యవేక్షించిన... శాంతి సాయిజన్ శేఖర్

నాచారం ,మార్చి12 (నేటి ఫోకస్ న్యూస్ ):



డివిజన్ పరిధిలోని అన్నపూర్ణ కాలనీలో నూతన సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంజూరైన రూ.30 లక్షల పనులను మాజీ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా శాంతి సాయిజెన్ శేఖర్ మాట్లాడుతూ, కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చేపట్టిన సిమెంట్ రోడ్డు పనులు పూర్తయ్యిన వెంటనే వెస్లీ స్కూల్కు వెళ్లే రహదారిని కూడా నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, విఠల్ యాదవ్, మధుబాబు, సోమయ్య, అలీ భాష, వసంత్ తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితునికి 10 సంవత్సరాల జైలు శిక్ష, 10,000/- జరిమానా

నేటి ఫోకస్ న్యూస్ మార్చి 12

మహబూబాద్ జిల్లా పెదవంగర మండల పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్య కేసులో నిందితునికి న్యాయస్థానం 10 సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది.

లక్ష్మక్కపల్లి గ్రామం కి చెందిన ఫిర్యాదుదారు పదమటింటి సోమనర్సమ్మ, నిందితుడు చింతల యాకయ్య మీద ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీస్ స్టేషన్లో క్రైం నంబర్ 14/2017 కింద భారతీయ శిక్షాస్మృతి చట్టంలోని సెక్షన్ 498(ూా), 302 ూజ ప్రకారం నమోదు చేసిన కేసుకు సంబంధించి మహబూబాబాద్ లోని ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు-కమ్-స్పెషల్ సెషన్స్ జడ్జి (పోక్సో కేసులు) గౌరవ న్యాయమూర్తి మొహమ్మద్ అబ్దుల్ రఫీ విచారణ జరిపి ఈరోజు తీర్పు వెలువరించారు.




ఈ కేసుకు సంబంధించి విచారణ పూర్తిచేసిన అనంతరం న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ కేసులో ప్రభుత్వం తరపున పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొంపల్లి వెంకటయ్య సమర్థవంతంగా వాదనలు వినిపించగా, కోర్ట్ లియాజన్ ఆఫీసర్ ఎన్. జీనత్ (ూ×, ఙజ=దీ) కేసు పురోగతిలో కీలక పాత్ర పోషించారు. ఈ కేసు దర్యాప్తును కరుణ సాగర్ రెడ్డి (ూజ్రూ, క్రైమ్స్, రాచకొండ) నిర్వహించారు. కోర్టు విధులలో భాగంగా జఖా జె. అనిల్ కుమార్ (ూజ 1275), పెద్దవంగర పోలీస్ స్టేషన్ కేసుకు సంబంధించిన కోర్టు ప్రక్రియలను సమన్వయం చేయడంలో సహకరించారు. ఈ కేసులో బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేసిన దర్యాప్తు అధికారులు, ప్రభుత్వ న్యాయవాది పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ శబరీష్ అభినందించారు

# రవి నాయక్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాగిరి మోహన్ రెడ్డి

నాచారం, మార్చి 12 (నేటి ఫోకస్ న్యూస్):



బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు రవి నాయక్కు మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవి నాయక్ ప్రజాసేవలో ముందుండి పనిచేస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు.రాష్టంలో గిరిజనుల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న సేవలు మరింత విస్తరించాలని, ఆయన్ను మంచి ఆరోగ్యం, ఆయుష్షుతో దేవుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# అమ్మాయి చదవు సమాజానికి దేశానికి వెలుగు

## మంజీర రోటరీ క్లబ్ అధ్యక్షులు కిషన్

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 12




ఈరోజు పుల్కల్ మండలం లోని గోంగూలుర్ తాండ లో రోటరీ క్లబ్ అఫ్ మంజీరా సంగారెడ్డి వారు 30మంది స్వయం సహాయక సంఘాల నిరక్షరాస్యులైన మహిలలకు వ్రాత సామాగ్రి పంపిణీ చేశారు ప్రతి మహిళ అక్షరాస్యులు కావాలని అమ్మాయి చదువు సమాజానికి మరియి దేశానికి వెలుగు అని రోటరీ క్లబ్ ఆఫ్ మంజీర సంగారెడ్డి అధ్యక్షులు ఏ కిషన్ తెలిపారు అందరిని అక్షరాస్సులు చేయాలని ఉద్దేశంతో ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు 2022 నుండి 2027 సంవత్సరానికి కేటాయించిన ఐదు సంవత్సరాలలో ఐదు కోట్ల మందిని అక్షరాసులు చేయాలని ఈ కార్యక్రమం ఉద్దేశం అక్షరాస్యత ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైనది అని విశ్రాంతి మండల విద్యాధికారి రోటరీ క్లబ్ సభ్యులు డి అంజయ్య గారు అన్నారు సంగారెడ్డి జిల్లాలో 55,371 మందికి స్వయం సహాయక నిరక్షరాశు లను గుర్తించి విద్యావంతులను చేయాలని జిల్లా వయోజన విద్యాశాఖ నిర్ణయించింది మహిళలు ప్రధానంగా గిరిజన మహిళలు విద్యావంతులు కావాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో రోటరీ సభ్యులు దినేష్,గుంగుళూరు తాండ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ గారు స్వయం సహాయక అధ్యక్షులు విద్యా గారు తదితరులు పాల్గొన్నారు.



# సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నేటి ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చ్ 12

సదాశివపెట మండలంలోని కంబాలపల్లి గ్రామంలో మన ప్రియతమ నాయకుడు సిడిసి చైర్మన్ గడిల రాంరెడ్డి గారి జన్మదిన వేడుకను కంబాలపల్లి నూతన పాలకవర్గ సమక్షంలో సర్పంచ్ ఇందూరి బారతమ్మ బాబు ఉప సర్పంచ్ కుమ్మరి పార్వతమ్మ ఆంజనేయులు మరియు గ్రామ పెద్దలు భీం సెన్ రెడ్డి మరియు వార్డు మెంబర్లు పసుల ప్రభు. అంజనేయులు. మునీర్. ప్రబాకర్ రెడ్డి. మాజి మెంబర్ క్రిష్ణ మరియు సదాశివపేట మండల సర్పంచులు మెంబర్లు మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు జరపడం జరిగింది

# పట్టుదలతో విద్యార్థులు సమాజంలో గొప్ప పౌరులుగా ఎదగాలి

## ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు మార్చి 12






పట్టుదలతో విద్యార్థులు సమాజంలో గొప్ప పౌరులుగా ఎదగాలి పట్టుదలతో క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ అన్నారు. పెద్దవంగర మండలంలోని అవుతాపురం గ్రామంలో గురువారం పీఎంశ్రీ జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు భావోద్వేగంతో వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు పినగాని కళాధర్ మాట్లాడుతూ తరగతి గదిలోనే విద్యార్థుల భవిష్యత్తు నిర్మితమౌతుందని పేర్కొన్నారు. పాఠశాలను విడిచిన విద్యార్థులు ప్రతి ఒక్కరూ సమాజంలో గొప్ప పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈనెల 14 నుండి ప్రారంభం కానున్న పది పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి, పాఠశాలకు, తల్లిదండ్రులు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, రమేష్ కుమార్, రామ్మోహన్, రవి, శ్రీను, నరసింహ రావు, సింహాద్రి, వెంకటేశ్వర్లు, నర్సయ్య, మహబూబ్ అలీ, సురేందర్, సమ్మయ్య, సోమయ్య, రామతార, శిల్ప, అజయ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి పటేల్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 12

సీడీసీ చైర్మన్ గడీల రాంరెడ్డి పటేల్ జన్మదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు తన క్యాంపు కార్యాలయంలో వారిని శాలువాతో ఘనంగా సన్మానించి పుష్ప గుచ్చాన్ని అందజేసి వారికి హృదయపూర్వక హార్థిక జన్మదిన శుభాకాంక్షలు తెలిజేశారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ గడీల రాంరెడ్డి పటేల్ గారు ప్రజా సేవలో నిరంతరం ముందుండి పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్న నాయకుడని కొనియాడారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళు న్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా రాంరెడ్డి పటేల్ ను ప్రజలు మరింతగా ఆశీర్వదించాలని, వారు మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని పులిమామిడి రాజు ఆకాంక్షించారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చాట్ల సిద్దన్న, ఆత్మకూర్ సర్పంచ్ బింబాధర్ చారి, వెంకటాపూర్ సర్పంచ్ ఒగ్గు శ్రీనివాస్, నల్ల శంకర్, వైద్యం పవన్, పి. ఎం. ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, అఖిల్, తాలెల్మ రాము, సోమ శంకర్ మరియు నాయకులు, ప్రజాప్రతినిధులు మొదలగు వారు పాల్గొన్నారు.



# బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి మచ్చ శ్రావణ్ వర్ధన్నపేట రాయపర్తి , మార్చి 12, :

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా డా.వన్నాల వెంకటరమణ నియామకం అయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం ఈనెల 12 నుండి అమలులోకి వస్తుందని ప్రకటించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచందర్ రావు ను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియామకమైన డా.వన్నాల వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు చేశారు. గతంలో డా.వన్నాల వెంకటరమణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. తన సేవలను దృష్టిలో పెట్టుకొని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు బాధ్యతను అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్,రామచందర్ రావుకు , రాష్ట్ర నాయకులకు, జాతీయ బీజేపీ నాయకత్వానికి వెంకటరమణ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా.వన్నాల వెంకట రమణ బాల్యం నుండి స్వయంసేవక్, శ్రీ గురుకుల విద్యాలయం, మహేశ్వరం, నర్సంపేటలో 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యనభ్యసించినారు. తన 9-10 వ తరగతి లో ముఖ్య శిష్యక్ గా, హై స్కూల్ రోజుల్లో వర్గల్లో ఆర్ఎస్ఎస్ శిబిరాలకు హాజరయ్యేవారు. వెంకటరమణ తండ్రి మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు , బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ మెంబర్ గా ఉన్నారు. జన సంఘ్ తదనంతరం.. బీజేపీలో ఉండి ఒక పర్యాయం వర్ధన్నపేట ఎమ్మెల్యేగా సేవలందించారు.

వన్నాల వెంకటరమణ వృత్తిరిత్య డాక్టర్. వీరు ఎం.డి.ఎస్, పి.హెచ్.డి దంతవైద్య నిపుణులుగా ప్రొఫెసర్ గా దేశ విదేశాలలో తమదైన విశిష్ట సేవలందించారు. రాష్ట్రంలో, వరంగల్ జిల్లాలోని ప్రజలతో మమేకమై బీజేపీ ప్రతీ కార్యకర్తతో, నాయకులతో కలిసి పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని వెంకటరమణ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు అండగ...

నేటి ఫోకస్ న్యూస్ : భామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ మార్చి 12




ప్రభుత్వ పాఠశాలలో చదివే పేదవిద్యార్థులకు అండగా నిలుస్తూ గంగాపతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు సన్నప్పగారి సంతోష్ మరియు సతీష్ మల్కాపూర్ లో 6వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయం సందర్భంగా పాడ్ మరియూ పెన్నులు పంపిణి చేసారు. తను చదువుకున్న స్కూల్లో సేవా కార్యక్రమాలు చేయడము ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. వాళ్ల అమ్మానాన్నల గుర్తుగా గణపతి ఫౌండేషన్ సంస్థను స్థాపించినట్లు తెలిపారు. మల్కాపూర్ స్కూల్ కి సి ఎస్ ఆర్ నిధులు తేవడంలో పూర్తి సేవా సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మల్కాపూర్ సర్పంచ్ అనిల్, హెడ్ మాస్టర్ యాదగిరి మరియు వారి అధ్యాపక బృందం, ఆదర్శ పాఠశాల చైర్మన్ షహీదా, ఉపసర్పంచ్ ప్రవీణ్, వార్డు సభ్యులు అజగర్ అలీ, లక్ష్మణ్, ముస్కాన్ ఫహీం, శ్వేతా అనంతయ్య, శ్రీశైలం, వెంకట్, సందీప్, నరేష్, అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.